31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు : 8

## పోలీసుల ముందు లొంగిపోయిన మెటాఫండ్ నిర్వాహకుడు లోకేష్




**చురకలు ప్రతినిధి, కరీంనగర్ క్రైమ్, అక్టోబర్ 15 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో మేటాఫండ్ మని సర్క్యులేషన్ బిజినెస్ నిర్వహించిన హైదరాబాద్ కు చెందిన నిర్వాహకుడు లోకేష్ కరీంనగర్ పోలీసుల ముందు బుధవారం రాత్రి లొంగిపోయినట్లు తెలిసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని కరీంనగర్, జగిత్యాలలో పలు కేసుల్లో నిందుతునిగా ఉన్న లోకేష్ కోసం కరీంనగర్, జగిత్యాల జిల్లా ల పోలీసులు గత కొంత కాలంగా గాలిస్తున్నారు. అయితే ఇటీవలే లోకేష్ తండ్రిని, మరి కొంత మందిని జగిత్యాల పోలీసులు ఓ కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మేటా ఫండ్ యాప్ ద్వారా ప్రజలను మోసం చేసిన యాప్ నిర్వహకుడు లోకేష్ పోలీసుల ముందు లొంగిపోవడంతో మేటా ఫండ్ యాప్ ద్వారా మోసపోయిన బాధితులు తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి






- సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు విలేకరి, మల్యాల, అక్టోబర్ 15:** విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మల్యాల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చేయాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని, అదేవిధంగా స్టైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. నిజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. డిఎస్పీ రఘు చందర్, మల్యాల సి.ఐ నీలం రవి, ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి ప్రజలు సహకారం అందించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15:** జగిత్యాల పట్టణాభివృద్ధికి ప్రజలు సహకారం అందించాలని, ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టా లని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణం లోని 36వ వార్డులో రూ.36 లక్షలతో నిర్మించున్న సిసి డ్రైనేజీ, స్లాబ్ పనులకు భూమిపూజ చేసి, అర్వింద్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.13. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే జగిత్యాలకు అత్యధిక నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ పూర్తి అయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగు పర్చడం అందరి బాధ్యత అని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించాడు. మాజీ రాష్ట్రపతి డా.ఏపిజె. అబ్దుల్ కలాం జయంతి రోజున సైన్స్ ల్యాబ్ను ప్రారంభించడం ఆనందాయకమ న్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో ప్రతి విద్యార్థి కలలు కని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. డిఈవో రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, ఏఈ ధనుంజయ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశు వైద్యాధికారులతో కలసి పశువులకు వేశారు. అనంతరం గ్రామంలో రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ చేసి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డా. ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలల ఒకసారి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని, నాలుగు మాసాలు దాటిన పశువులకు టీకాలు వేయించాలన్నారు. అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తారని, పశువుల పెంపకందారులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య మరియు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. బోనగిరి నరేష్, పశు వైద్యాధికారులు డా.కిరణ్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, వేణుగోపాల్, ఎల్పస్లు రవీందర్, నాగేందర్ రెడ్డి, సహాయకులు శివకుమార్, షేక్ అహ్మద్, అనిల్,పోచయ్య, గోపాల మిత్రలు లింగమూర్తి, కిషన్, నర్సయ్య, మనోజ్, మణికంఠ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

- గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు
- కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15 :** గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్క రు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగా హన వారోత్సవాల సందర్భంగా ప్రభు త్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తు న్నారు. బుధవారం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని, అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్యుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## దోమలు వృద్ధి చెందకుండా నిల్వ నీటిని తొలగించాలి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 15 :** దోమలు వృద్ధి చెందకుండా నిల్వ నీటిని తొలగించాలని వీరాపూర్ రోడ్డు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు బుధవారం వినతి పత్రాన్ని అందించారు. వీరాపూర్ రోడ్డు అయ్యప్ప ఆలయానికి వెళ్లే మూలమలుపు వద్ద వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందడమే కాకుండా మంచినీటి సరఫరా బావి వద్ద వర్షం నీరు నిల్వ ఉంటున్నాయని నీకు నిలవకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ కు వివరించారు. పరిశీలించి నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపట్ల ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎద్దండి రాజు,చిలివేరి దేవ రాజం,తుమ్మ రాజేశం,కటకం రాజేష్,ఊరేడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరాన మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 15 :** మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గోదావరి తీరాన ఓ గుర్తు తెలియని మృతదేహం బుధవారం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన జోరిగే గంగాధర్(35) అనే వ్యక్తి నిర్మల్ పట్టణంలో ఫుట్ వేర్ (చెప్పుల దుకాణం)పెట్టి ఆర్థికంగా నష్టపోయాడు. ఈ నెల 8న ఇంట్లో నుండి ద్విచక్రవాహనం వెళ్లిన అతను ఇంటికి తిరిగి రాలేదు. మృతుడు ఈ నెల 10న సోన్ బ్రిడ్జి వద్ద గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం మృతదేహం కొత్త దామ్ రాజ్ పల్లి గోదావరి నది ఒడ్డున లభించింది. మృతుని భార్య జోరిగే మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 15 :** జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ)గా బాధ్యతలు స్వీకరించిన కన్నం హరిణిని బుధవారం పీఆర్టియూ టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పూల మొక్కను అందించి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని స్తంభం పల్లి, ఎండపల్లిలో బుధవారం పశువైద్య శిబిరాలు నిర్వహించి పశు వులకు గాలికుంటు నివార ణ టీకాలను వేశారు. ఎండపల్లి లో పశువైద్య శిబిరాన్ని వెల్గటూ ర్ ఏఎంసి చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డిప్రారంభిం చారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలి కుంటు నివారణ శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్, ఎండపల్లి పశువైద్యా ధికారులు పి శ్రీప్రియ, బూర మనోజ్, పశువైద్య సిబ్బంది, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి




**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 15:** స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రమూ చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. అత్యధికంగా వానాకాలం పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల ఆసక్తి దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అవసరమైతే మిల్లర్లకు కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. లిసీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన పంట కొనుగోలు కంటే అదనంగా, పంజాబ్ ,హర్యానా వంటి రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. 2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కోనుగోలు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని , సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 75 వేల ఎకరాల్లో వరి పంట సాగు అయిందని, మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇదివరకే సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 20 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 15,** తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు, విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 20 నుండి తేది: 31వరకు 'పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' ఘనంగా నిర్వహించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.గతంలో పనిచేసిన కొంతమంది పోలీస్ అధికారులు , సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొని ప్రజలు కూడా శాంతియుతంగా జీవిస్తున్నారని కమీషనర్ పేర్కొన్నారు.వారి త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా, ఈ పన్నెండు రోజుల పాటు కరీంనగర్ కమీషనరేటులోని పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీసు కమీషనర్ తెలిపారు. ప్రజలం దరూ ఈ సంస్మరణ వారోత్సవాలలో పాల్గొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరులకు నివాళు లర్పించాలని పోలీస్ కమీషనర్ కోరారు.పోలీసు సంస్మరణ వారోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు.

అక్టోబర్ 20 – బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల పోస్టర్ల ప్రదర్శన.

అక్టోబర్ 21 – అమరవీరుల దినోత్సవ కవాతు, వారి కుటుంబాలను సత్కరించడం మరియు బహుమతుల ప్రదానం.

అక్టోబర్ 22 – పోలీసు ప్రధాన కార్యాలయంలో రెండు విభాగాలలో ఆస్ట్రా సమావేశంలో ఆఫ్లైన్‌లో పోలీసు అధికారులకు వ్యాస రచన పోటీ మరియు విద్యార్థులు మరియు ప్రజలకు వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు మరియు ఫోటోగ్రఫీ పోటీ కోసం ఆన్‌లైన్ లింక్‌ను ప్రారంభించడం.

అక్టోబర్ 23 – పోలీసు ప్రధాన కార్యాలయంలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల ప్రదర్శన, షీ టీమ్ అవగాహన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన.

అక్టోబర్ 24 – మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ

అక్టోబర్ 25 – ప్రజలను కలుపుకుని పోలీసులు నిర్వహించిన సైకిల్ ర్యాలీ.

అక్టోబర్ 26 – పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను కలవడం మరియు వారి సంక్షేమం గురించి తెలుసుకోవడం మరియు పోలీసు అమరవీరుల విగ్రహాలకు నివాళులు అర్పించడం.

అక్టోబర్ 27 – హుజురాబాద్ డివిజన్ పోలీసులచే విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల ప్రదర్శన, షీ టీమ్ అవగాహన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన మరియు విద్యార్థుల కోసం పోలీస్ స్టేషన్లను సందర్శించడం – కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం.

అక్టోబర్ 28 – పోలీసు అమరవీరుల త్యాగాలు మరియు ప్రస్తుత పరిస్థితిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు మరియు వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు మరియు ఫోటోగ్రఫీ పోటీల కోసం విద్యార్థులు మరియు ప్రజలకు ఆన్‌లైన్ లింక్ ద్వారా వ్యాస రచన ముగింపు.

అక్టోబర్ 29 – పోలీసు ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది,

అక్టోబర్ 30 – ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన మొదటి ముగ్గురు విజేతలకు (వ్యాస పోటీ, షార్ట్ ఫిల్మ్ మరియు పోలీసులకు సంబంధించిన ఫోటోలు) బహుమతి పంపిణీ కార్యక్రమం.

అక్టోబర్ 31 – పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల ప్రదర్శన.

# రహదారుల పై ధాన్యం పోసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయ్యద్దు

**-రైతులను కోరిన ఇబ్రహింపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (15):** రైతులు రహదారుల పై దాన్యం పోసి ప్రజలను,ప్రయాణికుల ను ఇబ్బందులకు గురిచేయ్యద్దని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం అన్నారు. మండలంలోని ప్రధాన రహదారులపై మొక్కజొన్న లను ఆరబెట్టుతున్న రైతులను కలిసి పలుసుచనలు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రహదారుల వెంట ప్రయా ణించే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నందున మండలంలోని సంబంధిత రైతులందరు ప్రధాన రహదారిపై మొక్కజొన్నలను ఆరబెట్ట కుండా వారికి అనువైన ప్రాంతాలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రహదారుల వెంబడి దాదాపు 70 శాతం రోడ్డులను ఆక్రమించి వాటి పైనే మొక్కజొన్న ఆరబెట్టడం వలన వాహ నాలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పాటు చేయు ఒక వాహనం వస్తే మరో వాహనం వెళ్ళు టకు దారి లేదని, రోడ్ల మూలమలుపుల వద్ద కొన్ని ప్రాంతాల్లో మక్కలతోపాటు నడిరోడ్డుపై రాళ్లను కూడా పెట్టడం జరుగుతుందని దానివలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, మొక్కజొన్న పై నుండి వెళ్లిన వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుచున్నాయనన్నారు. చట్ట ప్రకారం సంబంధిత రైతులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, వాహనదారుల ప్రయాణికుల ఆరోగ్య దృష్ట్యా ఆలోచించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా దాన్యం అనువైన మైదనం లో అరబోయడం మంచిదన్నారు. రైతులు సహకరించలని ఎంపిడిఓ కోరారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**-ఇబ్రహింపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (15) :**

పాడి రైతులు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలని, జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ అన్నారు. బుధవారం ఫకీర్ కోండాపూర్ గ్రామంలో పశువులకు టికాలు వేయటం ప్రారం భించారు. ఈసందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుతూ ఇబ్రహింపట్నం మండలం లోని గ్రామాల్లో అక్టోబర్ 15 నుండి నవంబర్ 13వరకు పశువులలకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయటం జరుగుతుందన్నారు. ప్రతి ఆరు మసాలా కొకసారి రైతులు విధిగా టీకాలు వేంచు కోవాలని,గాలికుంటూ వ్యాధి ద్వారా వచ్చే నష్టాలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది జమున,రవితేజ,ప్రేమ్ గ్రామస్తులు గుంటి దేవయ్య,శివ,వెంకట్, సాయన్న, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్ట్ సాధించిన కరాటే విద్యార్థులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (15) :** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో నాగబాబు స్టూడియో అజీజ్ నగర్ హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ, జాతీయ బ్లాక్ బెల్ట్ ప్రశంసా పత్రాల ప్రధానోస్తవ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ లెజెండ్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత నటుడు సుమన్ చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు వి. హరిప్రిత్, ఏ. హృషికేశ్ కు శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో బెల్ట్ లు ప్రశంసా పత్రాన్ని, మెరిట్ అవార్డ్ పథకాలు అందజేసి అభినందిం చారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు శారీరిక మానసిక వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థుల ఎదుగు దలకు ఇలాంటి కరాటే ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ స్టేట్ జపాన్ కరాటే అసోసియేషన్ చైర్మన్ సినీ నటుడు సుమన్, జపాన్ కరాటే అసోసి యేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు ఆంజనేయులు, బాగ్యరాజ్, పవన్ కళ్యాణ్, నవీన్, విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మొహమ్మద్ సలీం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (15) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మొహమ్మద్ సలీం అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇండ్ల పనులను బర్దిపూర్, మూలరాంపూర్, ఎర్దండి గ్రామాలలో పరిశీలించారు. పనులు వేగవతం గా చేసుకోవలని ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించారు. ఇప్పటివరకు మంజూరు కాబడి నిర్మాణాలు చేసుకునేటువంటి లబ్ధిదారులకు అందరికీ వెంటవెంటనే డబ్బులు ఇప్పించడం జరిగిందని , నిర్మాణాలు చేపడుతున్న వారు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటే రావాల్సినటువంటి డబ్బులు వచ్చే ల చుస్తమన్నారు. మేస్త్రీల కొడతా ఇతర కారణాలతో నిర్మాణాలు ఆలస్యం కావద్దని నిర్ణీత సమయంలోపల నిర్మాణాలని పూర్తి చేసుకోవాల్సిందిగా లబ్ధిదారులకు సుచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి ,ఇబ్రహింపట్నం ఎఓ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దివాకర్ ,ప్రసాద్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో పోషణ్ మహా కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో అంగన్వాడి కేంద్రాల అధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యలయం ఆవరణలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శోభారాణి సమక్షంలో పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సుపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు. పిల్లలు పౌష్టిక ఆహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మనం రోజు తీసుకునే ఆహారంలో ఉప్పు చక్కెర నూనెలను తగ్గించాలని, విటమిన్స్ ప్రోటీన్స్ ఉన్న పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులు ఉంటామనీ సుచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవళి, ఏఎన్ఎం రాజమణి, అంగన్వాడీ టీచర్లు గంగామణి,సంజీవరాణి, ఆశలు రజిత, జ్యోతి, గర్భిణీలు ,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు శివమహయెగి ఫౌండేషన్ పూర్తి సహకారం

**-శివమహయెగి ఫౌండేషన్ చైర్మన్ సోంతి మెహన్ యెగి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (15) :** క్రీడాకారులకు శివమహయెగి పౌడేషన్ ద్వారా పుర్తి సహకారం అందచేస్తామని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం బర్దిపుర్ గ్రామ శివమహయెగి పౌడేషన్ చైర్మన్ సోంతి మెహన్ యెగి అన్నారు. బుధవారం గ్రామంలోని క్రికెట్ క్రిడాకారులకు జర్సిలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండలని,క్రీడలతో మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. విద్యార్థులు, వృద్ధులు, యువకుల కోసం శివమహయోగి ఫౌండేషన్ ద్వారా పూర్తి సహకారం అందజేసి వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. క్రికెట్ జట్టు క్రీడాకారులకు 11 జెర్సీలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కానూరి దిలీప్ ,సొంతి వినోద్ ,కర్క రామ్, ఎండి సికిందర్ ,ఉల్లెంగ సాయికుమార్, రఘు, రాకేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిందితునికి మూడేళ్ల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** కన్న తల్లి, తమ్ముల దాడికి పాల్పడిన కేసులో నిందితుడైన ఎర్ర అక్షయ్ కుమారు మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ బుధవారం ధర్మపురి కోర్టు న్యాయమూర్తి ఏగి జానకి తీర్పు వెలువరించారు. మండలంలోని దొంతాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర కళావతి తన భర్త మృతి చెందిన తర్వాత తన పెద్ద కుమారుడు అక్షయ్ కుమార్ ఉంటుండగా, అక్షయ్ కుమార్ తరుచుగా డబ్బుల కోసం గొడవలు పడటం, దాడికి పాల్పడటంతో కళావతి తన తల్లి ఇంటికి వెళ్లి పోయింది. 2020 అక్టోబర్ 04న అక్షయ్ కుమార్ తన స్నేహితులు కలిసి వచ్చి తన తల్లి, తమ్ములపై దాడికి పాల్పడ్డాడు. దీంతో కళావతి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు నిందితున్ని అరెస్టు చేసి కోర్టు హాజరుపర్చగా, కేసును విచారించిన న్యాయమూర్తి ఏగి జానకి నిందితునిపై నేరం రుజువు కావడంతో నిందితుడు అక్షయ్ కుమార్కు మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన ఏపిపి రాజేష్, విచారణాధికారులు శ్రీకాంత్, కిరణ్ కుమార్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ మహేష్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# పూల తోటలను పరిశీలించిన ఉద్యాన విస్తరణ అధికారి

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 15 :** రైతులు వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పాటు పూల సాగుపై దృష్టి సారించాలని ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్ సూచించారు. బుధవారం మండలంలోని జోగిన్ పల్లి గ్రామంలో పూల తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూల సాగు ద్వారా తక్కువ కాలంలోనే మంచి ఆదాయం పొందవచ్చునని పేర్కొన్నారు. పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు పూల మొక్కలు నాటేందుకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ అందిస్తున్నట్లు



తెలిపారు. గులాబీ,బంతి,చామంతి,మల్లె వంటి పూల సాగుకు ఎకరానికి రూ. 8,000సబ్సిడీ,అలాగే లిల్లీ, గ్లాడియోలస్ వంటి దుంపజాతి పూల సాగుకు ఎకరానికి రూ. 40,000 సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. పూల సాగులో ఆసక్తి ఉన్న రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫోటోతో సంబంధిత హెచ్ఇవో లేదా ఏఈవో వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా కూరగాయల సాగు చేసే రైతులకు పందిరి కూరగాయల కోసం, మల్చింగ్ కవర్ కోసం కూడా సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల రైతులు వీటికి కూడా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వ్యక్తి గత పరిశుభ్రతే ప్రధానం

### -ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మొహమ్మద్ సలీం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (15) :** విధ్యర్ధులు వ్యక్తి గత పరిశుభ్రతే ప్రదానం గా చుసుకోని ,భోజనం చేసేముందు చేతులను సబ్బు తో పరిశుభ్రంగా కడుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలీం అన్నారు. మండలం ఎర్దండి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు వ్యక్తి గత




పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఎంపిడిఓ పాఠశాల విద్యార్థులతో చేతులు శుభ్రంగా కడుక్కు నే విధానాన్ని చేపించారు భోజనం చేసేముందు విద్యార్థులందరూ సబ్బుతో చేతులను 20 నుండి 30 సెకండ్ల వరకు కడుక్కో వడం వలన చేతులకు ఉన్నటువంటి క్రిమి కీటకాలు తొలగించ బడతాయి అందువలన ఎలాంటి అనారోగ్య బారిన పడకుండా ఉంటారని, పాఠశాల విద్యార్థులు ప్రతిరోజు శుభ్రం గా చేతులను కడుక్కోవడమే కాకుండా వారి ఇంటి వద్ద కూడా వారి కుటుంబ సభ్యులందరినీ పరిశుభ్రంగా చేతులు కడుక్కునే విధంగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి మనోజ్,కారోబార్ రతన్,ఫీల్డ్ అసిస్టెంట్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రులను కలిసిన జువ్వాడి నర్సింగ్ రావు

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 15 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు బుధవారం సచివాలయం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయన మంత్రిని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని జువ్వాడి నర్సింగ్ రావు విజ్ఞప్తి చేయగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ, గురువారం నుండి రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించను న్నట్లు తెలిపారు. తరువాత జువ్వాడి నర్సింగ్



రావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కూడా కలసి కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధి పనుల కోసం అవసరమై న నిధులను మంజూరు చేయాలని కోరారు. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధి పనుల నిమిత్తం మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా,వారు సానుకూలంగా స్పందించారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను గురువారం నుంచే ప్రారంభించనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులు దళారులకు అమ్మి మోస పోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకం చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలి అని తెలిపారు.



# ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 15 :**

జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బెరిగేడి నర్సయ్య సరాల సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తక్షణమే



స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయలు ఎల్వోసిని మంజూరు చేయించి బుధవారం వారి కుటుంబ సభ్యులకు జగిత్యాలలో అందజేశారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమం




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 15 :** గురువారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కోరుట్ల, భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఉన్నత పాఠశాలల ఫిజిక్స్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల డిజిటల్ లిటరసి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ మాట్లాడుతూ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా డిజిటల్ పరిజ్ఞానంలో వెనుకబడకుండా ఉండేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సి.హెచ్. నాగరాజు, సంతోష్, సి.ఆర్.పి లు పి. గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి

### -జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.



బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశు వైద్యాధికారులతో కలసి పశువులకు వేశారు. అనంతరం గ్రామంలో రూ.12లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రానికి భూమిపూజ చేసి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డా. ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలల ఒకసారి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తారని, నాలుగు మాసాలు దాటిన పశువులకు టీకాలు వేయించాలన్నారు. అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు గ్రామాల్లో పశు వులకు గాలికుంటు నివారణ టీకాలు వేస్తారని, పశువుల పెంపకందారులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య మరియు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. బోనగిరి నరేష్, పశు వైద్యాధికారులు డా.కిరణ్ రెడ్డి, బద్దం రాజేందర్ రెడ్డి, వేణుగోపాల్, ఎల్లస్వ రవీందర్, నాగేందర్ రెడ్డి, సహాయకులు శివకుమార్, షేక్ అహ్మద్, అనిల్,పోచయ్య, గోపాల మిత్రలు లింగమూర్తి, కిషన్, నర్సయ్య, మనోజ్, మణికంఠ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేపట్టాలి

### -జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్

**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 15 :** ధర్మపురి మున్సిపాలిటి పరిధిలో పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ అధికారులను



ఆదేశించారు. బుధవారం ధర్మపురి పురపాలక సంఘ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఇతర పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మామిళ్ల శ్రీనివాసరావు, మేనేజర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులపై జులుం చేస్తే ఊరుకునేది లేదు

**-ఫుట్ పాత్ పై షాపుల తొలగింపు పై , వీధి వ్యాపారులకు మద్దతుగా ఎంఐఎం నేతల ఆందోళన**

**-వీధి వ్యాపారులకు అన్యాయం జరగనివ్వం.. సుడా చైర్మన్ హామీతో విరమణ**



**చురకలు విలేకరి, కరీంనగర్, అక్టోబర్ 14 :** నగరంలో ఎక్కడైనా వీధి వ్యాపారులపై ప్రభుత్వ అధికారులు ఎవరైనా జులుం చేస్తే, ఊరుకునేది లేదని ఫుట్ పాత్ వ్యాపారులకు అండగా ఎంఐఎం పార్టీ ఆందోళన పంథాను కొనసాగిస్తుందని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. నగరంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదురుగా,మున్సిపల్ గెస్ట్ హౌజ్ ను ఆనుకొని,గత రెండు దశాబ్దాలుగా ఫుట్ పాత్ను నమ్ముకొని వ్యాపారాలు చేసుకుంటున్నా వీధి వ్యాపారుల దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనాదిగా ఫుట్ పాత్ ను నమ్ముకొని జీవిస్తున్న పేదల దుకాణాలను ఎలా కూల్చుతారు అంటూ, మున్సిపల్ గెస్ట్ హౌస్ ప్రహరీ గోడ నిర్మాణం ఐదు ఫీట్లు వెనక్కి వెళ్లి సెట్ బ్యాక్ తీసుకొని నిర్మించాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆపార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు,నాయకులు మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద పనులను అడ్డుకొని, ఆందోళన నిర్వహించారు.వీధి వ్యాపారులైన పేదల దుకాణాలను మునిసిపల్ అధికారులు తొలగించడంపై ఎంఐఎం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తక్షణమే ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిల దృష్టికి,ఫోన్ ద్వారా ఎంఐఎం నేత గులాం అహ్మద్ తీసుకెళ్లారు.సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ఎంఐఎం నేతలకు నచ్చచెప్పారు.వీధి వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్యాయం జరగనివ్వమని వారికి అండగా ఉంటామని వివరించారు.ఈ సీజన్లో వ్యాపారం చేసుకోవాలని మున్సిపల్ గెస్ట్ హౌస్ గోడను నిర్మాణం చేశాక సైతం ఇక్కడే శాశ్వతంగా వారికి ఉపాధి పొందేందుకు దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఇచ్చిన హామీతో ఎంఐఎం నేతలు ఆందోళన విరమిం చారు.వీధి వ్యాపారులు నరేందర్ రెడ్డి, గులాం అహ్మద్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ ఈ అంశానికి సంబంధించి ఎన్నోసార్లు అప్పటి ప్రభుత్వ పెద్దలకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు.అప్పుడు సైతం ఈ వీధి వ్యాపారులకు మద్దతుగా ఆందోళన నిర్వహించిన సంగతిని గుర్తు చేశారు. వీధి వ్యాపారుల పొట్ట కొడితే ఏ ప్రభుత్వంతోనైనా తాము పోరాడేందుకు సిద్ధమన్నారు.రెక్కాడితే డొక్కాడని కుటుంబాల దీన పరిస్థితిని తెలుసుకొని అధికారులు దుకాణాలు తొలగించకుండా ఉంటే బాగుండేది అన్నారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వీధి వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ట్రాఫిక్ పోలీసుల ఇబ్బందులు ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ట్రాఫిక్ ఏసిపి యాదగిరితో,మున్సిపల్ కమిషనర్ తో,సుడా చైర్మన్ ఫోన్లో మాట్లాడారు ఫుట్ పాత్ వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. దీంతో ఫుట్పాత్ వ్యాపారులలో ఆనందం నెలకొంది. తాము ఎప్పటికీ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ల మేలు మర్చిపోమని వీధి వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నేతలు బర్కత్ అలీ,ఇబ్రహీం,మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్,శర్ఫుద్దీన్,నాయకులు అలిబాబా,అజర్,అసదుల్లా బేగ్, సాజిద్,మజారోద్దీన్,తాజుద్దీన్, అబ్దుల్లా అసిమ్, వాజిద్ అలీఖాన్, వ్యాపారులు టిప్పు సుల్తాన్, ఆఫ్రోజ్ శమ్స్, జాకీర్, అల్లు, తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లకు అన్ని పార్టీలు కులసంఘాలు అంగీకరించాలి

**-జిల్లా మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవ తీర్మానం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 :** 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీతో సహా రాష్ట్రంలోని బిజెపి బీఆర్ఎస్ అన్ని పార్టీలు అన్ని కులసంఘాలు అంగీకారం తెలుపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు సంఘ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొప్పదేవయ్య అధ్యక్షతన మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మున్నూరుకాపు పటేల్ సంఘాల అధ్యక్షులు కొండ దేవయ్య,కోనరావుపేట ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘాల అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ 42% బీసీల రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీతో సహా బిజెపి బిఆర్ఎస్ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలోని అన్ని కుల సంఘాలు అంగీకరించాలని కోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై విధించిన స్టేను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకునేందుకు జేఏసీగా ఏర్పడినట్టే 42శాతం రిజర్వేషన్లు సాధించుకోవడానికి రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన తెలంగాణ బందును విజయవంతం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కోనరావుపేట ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ పాలకవర్గం కలిసికట్టుగా పనిచేస్తే సంఘం అభివృద్ధి సాధ్యం



అన్నారు.సంగం అభివృద్ధి కొరకు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సహకారాన్ని తీసుకోందామన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య మాట్లాడుతూ బిసి సంఘాల ఐక్యతను దెబ్బతీయడానికి కొందరు కుట్రలు చేస్తున్నారని బీసీ సంఘాలు ఐక్యంగా ఉండి ఆ కుట్రలను తిప్పి కొట్టాలని రిజర్వేషన్లు 42% సాధించుకోవాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాకుండా శాసనసభ పార్లమెంటు చట్టసభలలో కూడా 42శాతం రిజర్వేషన్లు సాధించుకున్న నాడే బీసీ కులాలు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ రంగంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్యను జిల్లా సంయుక్త కార్యదర్శి హరీష్‌లను వారు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ జిల్లా కార్యవర్గం సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంట వ్యాధి టీకాలను వేయించాలి

**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 15 :** వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి,రామక్రిష్ణాపూర్ గ్రామాలలో గేదెల కు,గోజాతి పశువులకు గాలి కుంట వ్యాధి టీకాలను పశు వైద్య అధికారులు శ్రీకాంత్, అభిలాష్ రెడ్డి 145 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ.. ఈనెల 15 నుండి వచ్చే నెల 15 వరకు గ్రామాలలో ఈ టీకాలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పశువుల రైతులు గాలి కుంట టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# మానేరు అనంతరెడ్డికి గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15 :** కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త కడారి అనంతరెడ్డికి అరుదైన పురస్కారం దక్కింది. మిస్సైల్ మాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ కళాభారతి ఆడిటోరియంలో బుధవారం లీడ్ ఇండియా ఫౌండేషన్, ట్రస్మా ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పలువురు విద్యావేత్తలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ విద్యావేత్త పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సుమారు 40 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డిని గవర్నర్ శాలువ , జ్ఞాపికతో పురస్కారాన్ని ప్రధానం చేశారు. విద్యారంగం తో పాటు క్రీడారంగంలో ఎనలేని సేవలందిస్తూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా అనంతరెడ్డి నిలిచారు. గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న అనంతరెడ్డిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకి ఘన నివాళి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15 :** నగరంలోని అంబేద్కర్ నగర్ లో సామాజిక కార్యకర్త మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో భారతరత్న మిస్సైల్ మాన్,మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు దేశం గర్వించదగ్గ నాయకులని మహా మేధావి వారు చేసిన అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత వారి అడుగుల్లో నడవాలని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో..సామాజిక కార్యకర్త మహమ్మద్ అమీర్ , కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ కార్పొరేటర్ కుర్ర తిరుపతి , కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు రాం రెడి, యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కిరణ్ కుమార్, సాజిద్ ,గంగుల దిలీప్, మహమ్మద్ మెహరాజ్, చాతర్ల దామోదర్, రాజలింగం, కిష్టయ్య,సర్వర్, అక్బర్,అహ్మద్,లాచయ్య,నాగరాజు,పాషా,జమీల్,కీర్తి కుమార్,ఇమ్రాన్, మనోజ్,బ్రహ్మం,అనిల్, రమేష్, బబ్బన్, ధన్ను తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చాట్ల లక్ష్మి,భర్త శంకరయ్య, వయసు 52 సంవత్సరాలు,కులం ముదిరాజు,గ్రామం తిమ్మాపూర్ అను ఆమె పోలీస్ స్టేషన్కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ఏమనగా తన భర్త అయిన చాట్ల శంకరయ్య, తండ్రి పెద్ద రామయ్య,వయసు 55 సంవత్సరాలు,కులం ముదిరాజు అను అతను గత కొంతకాలం నుండి హైబీపీ,హై షుగర్ వ్యాధితో బాధపడుతూ మందులు వాడిన తగ్గకపోయేసరికి జీవితంపై విరక్తి చెంది ఈరోజున మధ్యాహ్నం తన ఇంటిలోని దూలానికి తనకు తానుగా తాడుతో ఉరివేసుకొని చనిపోగా ఇట్టి దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హుజురాబాద్ రచయిత పుల్లాచారికి మరో పురస్కారం

## -పురస్కారాన్ని ప్రకటించిన తెలుగు విశ్వవిద్యాలయం



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ అక్టోబర్ 15 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కథా రచయిత రావుల పుల్లాచారి కి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023 సంవత్సరానికి గాను పురస్కారాన్ని మంగళవారం నాడు ప్రకటిచింది. ఇదే విశ్వవిద్యాలయం నుండి పుల్లాచారి గతంలో కూడా నాటక రంగంలో పురస్కారాలను పొందిన విషయం తెలిసిందే.అయన రాసిన రచ్చబండ నాటిక విశేష ప్రాచుర్యాన్ని పొందింది. అయన రాసిన ఎన్నో గ్రామీణ నేపథ్యంగా ఉన్న కథలు విమర్శకుల ప్రశంసలు పొందాయి.అనేక కథలు పలు దిన,వార,పక్ష,మాస పత్రికల్లో ప్రచురితమయ్యాయి.ఆయన గతంలో నంది నాటక అవార్డు కూడా అందుకున్నారు.గత నాలుగు దశాబ్దాలుగా సాహిత్య రచన చేస్తూ పలు నాటికలు, కథలు,కవితలు రాస్తున్నారు.అయన నాటికలు,ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ కళాసంస్థల ద్వారా ప్రదర్శిత మవుతున్నాయి.రంగస్థల పునరుజ్జీవం కోసం సమకాలీన సమాజ పరిస్థితులను ఆకళింపచేసుకుని,నాటికల్లోని ప్రతి పాత్రలో ఆయనే పరకాయ ప్రవేశం చేసి,ఆయా పాత్రలచేత మాట్లాడించే మాటలను రాయడానికి రావుల పుల్లాచారి పడుతున్న శ్రమ ఎంతో విలువైనది.ఆయన రాసిన ప్రతి నాటిక ప్రజామోదం పొంది,చాట్ల శ్రీరాములు, డి.ఎస్.ఎన్.మూర్తి లాంటి దిగ్గజ నాటక ప్రయోక్తలు,దర్శకుల చేత ప్రశంసలు పొందినవే.రావుల పుల్లాచారి రాసిన అలాంటి నాటికల్లో నుండి అత్యుత్తమైన ఎనిమిది నాటికలతో ఒక సంకలనం రావడం తెలుగు రంగస్థలానికి శుభసూచకమని ఇండిపెండెంట్ జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య అన్నారు. నాటిక రచయితగా ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి నంది అవార్డును, ఇటీవలే తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం నుండి కీర్తి పురస్కారాన్ని అందుకుని హుజురాబాద్ ప్రాంత సాహిత్య కీర్తిని తెలుగు నేలపై విస్తరింపచేసిన మిత్రులు రావుల పుల్లాచారి నుండి మరిన్ని సృజనాత్మకమైన సామాజిక ప్రయోజనం కలిగిన రచనలు రావాలని అయన అభిలషించారు. కాగా తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారానికి ఎంపికైన అయన హుజురాబాద్ వాస్తవ్యులు, మిత్రులు,సాహితి మిత్రులు ఆయనను అభినందిస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి సెమినార్‌లో అట్ల శ్రీనివాస్ రెడ్డి పేపర్ ప్రెజెంటేషన్

## -విద్యార్థుల కెరీర్ మార్గదర్శనానికి కౌన్సెలింగ్ అనివార్యం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15 :** తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గోదావరి ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సెమినార్ ఇంపాక్ట్ అఫ్ కౌన్సిలింగ్ ఆన్ ఆన్ అకాడమిక్ పెర్ఫార్మన్స్ అండ్ కెరియర్ చాయిస్ ఆఫ్ స్టూడెంట్స్ లో స్పెషల్ ఎడ్యుకేటర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.కౌన్సిలింగ్ ఇంటర్వెన్షన్స్ ఫర్ క్రియేటింగ్ సైకలాజికల్లీ సేఫ్ అండ్ ఇంక్లూజివ్ క్లాస్ రూమ్ ఫర్ చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ అనే అంశంపై చేసిన అట్ల శ్రీనివాస్ రెడ్డి  పేపర్ ప్రెజెంటేషన్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు కెరీర్ మార్గదర్శనంలో కౌన్సెలింగ్ పాత్రను లోతుగా విశ్లేషించారు. కౌన్సెలింగ్ ద్వారా ప్రత్యేక విద్యార్థుల భావోద్వేగ స్థితి మెరుగై, వారి విద్యా ప్రగతి మరియు జీవిత లక్ష్యాల సాధన సులభమవుతుందని ఆయన వివరించారు. సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు, అధ్యాపకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై విలువైన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్ గారి చేతుల మీదుగా పరిశోధనా పత్రంలతో పబ్లిషింగ్ చేసిన పుస్తకం మరియు పబ్లికేషన్స్ సర్టిఫికేట్ ను అందించారు. ప్రొఫెసర్ డా. పి. స్వాతి గారు మరియు ప్రొఫెసర్ డా. రామాదేవి గారు డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి గారి ప్రెజెంటేషన్‌ను అభినందించారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 15 :** మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధులు సంక్షేమ శాఖ  పెద్దపల్లి ఆధ్వర్యంలో, మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా తెలంగాణ సాంఘిక గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో మల్లాపూర్‌లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సుచరిత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల హక్కుల గురించి వివరిస్తూ బాలికలు సంస్కారంతో కూడిన చదువు నేర్చుకోవడం వలన ఉన్నత విలువలు నేర్చుకుంటారని, బాగా చదవడం వల్ల ఉన్నత శిఖరాలని అధిరోహిస్తారని సోషల్ మీడియాకి మరియు మొబైల్‌లకి దూరంగా ఉంటూ వాటి నుంచి మంచిని మాత్రమే గ్రహించి క్రమశిక్షణతో కూడిన చదువు నేర్చుకోవాలని,అలా చేయడం వలన, తమ జీవితంలో లక్ష్యం చేరుకోవడం సులభతరం అవుతుందని, బాలికల యొక్క హక్కుల, రక్షణ గురించి, ఆడపిల్లలు  అన్నీ రంగాలలో ముందు ఉండాలని వారికి రక్షణగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన చైల్డ్‌హెల్ప్ లైన్, భరోసా వంటి ఎన్నో భద్రతకేంద్రాలు ఉన్నాయని వివరించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి సోషల్ వర్కర్ శ్యామల మరియు సూపర్ వైజర సంతోష్   మాట్లాడుతూ బాల్య వివాహల వల్ల వచ్చే నష్టం గురించి మరియు పిల్లలకి సంబందించిన చట్టాల గురించి వివరించారు. పిల్లల భద్రత కొరకై పనిచేసే హెల్ప్ లైన్ నంబర్ 1098 ఇతర హెల్ప్ లైన్ల గురించి వివరించడం జరిగింది.నశాముక్త్ భారత్ కమ్యూనిటి ఎడ్యుకేటర్ శ్యామల మాట్లాడుతు యువత మత్తుకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోకూడదని, అలవాటు వ్యసనంగా మారి ప్రాణాలను హరించేస్తుందని మత్తు ప్రభావం అంశాలపై మరియు దానికి సంబందించిన హెల్ప్ లైన్ 1446 గురించి విద్యార్థులకు తెలియచేసారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీ నిర్వహించి, విజేతలకి బహుమతులు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి దేవసేన , పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పరిశీలకుడిగా నియామకం



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 15 :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల మైనార్టీ విభాగం ఇంచార్జిగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సిరాజోద్దీన్ మున్నూర్ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా సిరాజోద్దీన్ మన్సూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం తథ్యమన్నారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపాడు.

# కరీంనగర్ నాకా చౌరస్తాలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి

## -బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి  ఎండి ముజీబ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15 :** కరీంనగర్ పట్టణంలోని నాకా చౌరస్తాలో  మాజీ రాష్ట్రపతి  ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని  బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ కోరారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.భారత పదకొండవ రాష్ట్రపతి గా పనిచేసిన అబ్దుల్ కలాం అంతకుముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ,భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా పనిచేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.1998లో భారత దేశ పొక్రాన్.2,అను పరీక్షల్లో కీలకమైన సంస్థగత , సాంకేతికలో అబ్దుల్ కలాం కీలక పాత్ర పోషించారన్నారు.అందుకే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.అబ్దుల్ కలాం భావితరాలకు గుర్తుండిపోయేలా ఆయన విగ్రహాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయాలని అధికారులకు,ప్రజా ప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగావిజ్ఞప్తి చేశారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 15 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల  కేంద్రంలోని యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్  ఆధ్వర్యంలో  నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్  షాహిద్, తెలిపారు.బుధవారం తిమ్మాపూర్ యూత్ 4 జాబ్స్ ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో జరుగుతున్న ఇంట ర్వ్యూల తీరును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ 4జాబ్స్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ మేళాలో మెరీనా పెయింట్స్ కంపెనీలో 117మంది దివ్యాంగులు పాల్గొనగా,అందులో 50మంది ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇందులో ఎంపికైన వారికి శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.నిరుద్యోగ దివ్యాంగుల యువతీ, యువకులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంపై మెరీనా పెయింట్స్ కంపెనీ ప్రతినిధులతో పాటు యూత్ 4 ఫౌండేషన్ మండలాల ఇన్చార్జ్ మోరే కృష్ణ, ద్దోడ్డే రాజు, రెగ్యులర్ ట్రైనర్స్, రహీం, కోఆర్డినేటర్స్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# బిసి బంద్‌ను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, అక్టోబర్ 15 :** బిసి రిజర్వేషన్ల అమలుకై ఈనెల 18న తల పెట్టిన బిసి బంద్ను విజయవంతం చేయాలని బిసి జెఎసి నాయకులు పుష్పాల లింబాద్రి అన్నారు. బుధవారం మెట్పల్లి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ప్రభుత్వం జీవో 9ని తీసుకరాగా కొందరు హైకోర్టుకు వెళ్లి స్టే తీసుకవచ్చారని, బిసిల పట్ల వ్యవహరిస్తున్న వైఖరికి నిరసనగా, ఈ నెల 18న తల పెట్టిన బిసి బంద్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోగిటి అంజయ్య, మాజీ ఎంపీపీ నల్ల వెంకటేశ్వర్లు, బీసీ సంఘ జిల్లా బాధ్యులు బొమ్మేల శంకర్, చింతకుంట దేవేందర్, భోగ గంగాధర్, జంగిటి శ్రీధర్, రాంపల్లి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా డిసిసి ఎన్నిక

**-రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్‌కు పూర్వవైభవం**
**-కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**-తమిళనాడు మాజీ ఎంపీ డా. జయ కుమార్, ఎమ్మెల్యే విజయరమణా రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ 15 :** ప్రజాస్వామ్య బద్ధంగా డీసీసీ ఎన్నిక జరుగుతుందని తమిళనాడు మాజీ ఎంపి డా. జయ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ఆర్.కే గార్డెన్స్ లో ఎఐసిసి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపి డా. జయ కుమార్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుతో కలిసి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జయకుమార్ మాట్లాడుతూ ఏఐసీసీ నిర్ణయం హర్షించదగ్గదని, రాబోయే భవిష్యత్తు కాలంలో సమర్ధవంతమైన నాయకుని ఎన్నుకోగలుగుతామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయి నుంచి వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంలో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలతో పాటు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం గ్రామంలో కూడా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వివరించారు. డిసిసి ఎన్నికకు ప్రతి కార్యకర్త స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని, అయితే అభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు. డిసిసి అధ్యక్షుని ఎంపిక కోసం ఈ నెల 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం కేంద్రానికి పంపిన బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తేల్చకపోవడం సరి కాదన్నారు. అమలు కానీ 42 శాతం బిసి రిజర్వేషన్ అసెంబ్లీ తీర్మానం చేసిందని చెబుతున్న బిజెపి నాయకులు కేంద్రంలో నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీని నిలదీయాలన్నారు. అభిప్రాయ సేకరణతో పెద్దపల్లి జిల్లా డిసిసి ఏర్పాటు పారదర్శకంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ జాతీయ భారత్ జోడో యాత్రతో మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను గ్రామీణ స్థాయి ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాశీపాక రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గండు సంజీవ్, మండల పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

**-రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15 :** 2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగులు నిరసన తెలిపి అనంతరం కలెక్టరేట్ ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గద్ద జగదీశ్వర చారి మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవినపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ బకాయిలు రాక ఇప్పటి వరకు రాష్ట్రంలో 16మంది పెన్షనర్లు చనిపోయారని చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని పరిస్థితిలో దీనావస్థలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్గనైసింగ్ కార్యదర్శి మామిడాల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేద్దామని అన్నారు. కోశాధికారి కనపర్తి దివాకర్ మాట్లాడుతూ బకాయిలు రాక పెళ్లిళ్లు చేయలేక, ఇల్లు కట్టుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐల్నేని నరేందర్ రావు, వెంకటరమణ, నసీం అహ్మద్ కటకం ప్రభు, కరుణశ్రీ, రాందాస్, వేణుగోపాల్, విమల, చంద్రమౌళి, చంద్రశేఖర్, దుబ్బయ్య, మదన్ మోహన్ రావు, బాజోజి శ్రీనివాస్, పిన్నంశెట్టి శ్రీనివాస్, మోర గోవర్ధన్, అందే శ్రీనివాస్ బాదం పురుషోత్తం, సత్యనారాయణ రావు, శంకరయ్య, పోచయ్య, ఉదయ్ భాస్కర్, ప్రతాప్, శ్రీపాద వెంకటరమణ, చింతల రవీందర్ రెడ్డి, వై రవీందర్, దొడ్డ సత్యనారాయ, మురళి కృష్ణ, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, అక్టోబర్ 15 :** ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుతో వస్తున్నాయని అందుకు ప్రథమ చికిత్సగా ప్రతిఒక్కరికి సిపిఆర్ పై అవగాహనా కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డా. ఎల్లాల ఆంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సీపీఆర్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని సమావేశ మందిరంలో గ్రామ పాలనధికారులకు సిపిఆర్ పై అవగాహనా కల్పిస్తూ అనంతరం డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలు గుండె జబ్బుల నుంచి రక్షించుకువడానికి ప్రతి ఒక్కరూ సిపిఆర్ కార్డియో పల్మనరీ రీసెర్సిటేషన్ పై అవగాహన పెంచుకొని అత్యవసర సమయంలో మన తోటి వారికి సిపిఆర్ చేసి అంబులెన్స్ ద్వారా దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు నిలబెట్టొచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సరైనా పోషకాహారం తీసుకుంటూ ఉప్పును తగ్గించాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, జీవనశైలి మార్పుల ద్వారానే వ్యాధులను అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివాని, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అచ్యుత్ రావు, జగన్ కార్యదర్శులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 15 :** జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బెరిగేడి నర్సయ్య సరాల సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయలు ఎల్వోసిని మంజూరు చేయించి బుధవారం వారి కుటుంబ సభ్యులకు జగిత్యాలలో అందజేశారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువలు జ్యోతి లక్ష్మణ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు సన్మానం



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 15 :** జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజిపి ఓంప్రకాష్, టిపిసిసి లీగల్ సెల్ జిల్లా చైర్మన్ మహమ్మద్ సలీంలను బుధవారం జగిత్యాలలో ధర్మపురి బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ధర్మపురి కోర్టు అభివృద్ధి, నూతన భవనం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, ఉపాధ్యక్షులు బందెల రమేష్, కోశాధికారి జజాల రమేష్, న్యాయవాదులు కస్తూరి శరత్ కుమార్, కంచి సురేష్, ఏజిపి ఇమ్మడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**చురకలు విలేకరి, బీర్‌పూర్, అక్టోబర్ 15 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నేషనల్ నిమ్స్ కు మెరెట్ స్కాలర్షిప్ కు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు గ్రామానికి చెందిన బిసి సంక్షేమ జిల్లా ఉపాధ్యక్షుడు సూర వినోద్ బుధవారం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, ఆమ్ల స్ఐ రాహుల్, స్కూల్ టీచర్లు, మండల నాయకులు నారపాక రమేష్, గుడిసె జితేందర్ యాదవ్, ఆడెపు తిరుపతి, రమేష్, మామిడి సెల్లి కవిచంద్ర వెంకటేష్ తదితరులున్నారు.

# ఆల్ ఫోర్స్లో భారతరత్న" డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15:** "భారతరత్న" డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం భారతదేశానికి అందించి నటువంటి సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని మరియు వారు చేసిన సేవలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిబడ్డాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వారి జయంతిని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. మేడం మనకి ముందు వారు వారి చిత్రపటానికి ఘనంగా



పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత అబ్దుల్ కలాం గారిని స్ఫూర్తిగా తీసుకోవాలని మరియు వారి నిర్దేశించిన టువంటి మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించినట్లయితే వారు ఎంచుకున్నటు వంటి రంగంలో సందేహం లేకుండా విజేతలు అవుతారని చెప్పారు. 11వ రాష్ట్రపతిగా, ఇస్రో శాస్త్రవేత్తగా పేరు గాంచిన వారు భారత దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని సాధించారని మరియు అనేక ప్రతిష్టాత్మక అవార్డులను పొందాలని పూర్తిచేస్తూ తన జీవితాన్ని విద్యార్థులకు అంకితమిచ్చానని గుర్తు చేస్తూ వివిధ హొదాలలో విజయాలు సాధించడంతో ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారులుగా డిఆర్డిఓ ముఖ్య కార్యదర్శిగా నియమింపబడి విజయాలు సాధించారని, ప్రోఖ్రాన్ అణు పరీక్షలలో రాజకీయ సాంకేతిక పాత్ర పోషించి అగ్రదేశాల సరసన మన భారతదేశాన్ని చేర్చాలని చెప్పడంలో ఎటువంటి అతిశక్తి లేదని చెప్పారు. చేశారు. ఒక స్టంటు ను సైతం అభివృద్ధి చేసి ఆరోగ్య రంగా నికి తనదైన సేవలను అందించారు. గౌరవ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ గారు 2015లో వారి స్మృతిలో ఒక పోస్టల్ స్టాంపు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. "కలాం నీ జీవితానికి సలాం" "కలాం భావి భారతానికి ప్రతీక"బీ నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# డాక్టర్ బంగారి స్వామిని సన్మానించిన హాఫీజ్ యూసుఫ్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 15:** యూరప్ లోని ప్రముఖ దేశమైన స్విట్జర్లాండ్ బెర్న్ లో..డాక్టర్ గైచిన్ ఆధ్వర్యంలో రోబోటిక్ మోకాలి కీలు మార్పిడి సర్జరీ ట్రైనింగ్ విజయవంతం గా పూర్తి చేసుకొని కరీంనగర్ కు తిరిగివచ్చిన రేనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, జయింర్ రీప్లేస్ మెంట్, స్పైన్ సర్జర్ ప్రొఫెసర్ డాక్టర్ బండారి స్వామిని, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ, సున్ని మరకజీ



మీలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ బుధవారం నగరంలోని రేనే ఆసుపత్రిలో మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా సన్మానించారు. ప్రపంచస్థాయి రోబోటిక్ ఆర్థోపెడిక్ సేవలు కరీంనగర్ వేదికగా ఉత్తర తెలంగాణ ప్రజలకు అందించాలనే సంకల్పంతో స్విట్జర్లాండ్ లో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్నందుకు బంగారు స్వామికి శు భాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బంగారి స్వామి మంచి మనసున్న డాక్టర్ అని పేద మధ్యతరగతి ప్రజల పట్ల ఆత్మీయత దయ ప్రేమానురాగాలను చూపించే మంచి మనిషి అని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో ఇంతింతై వటుడింతై మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేనే ఆసుపత్రి సేవలను ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి గడిచేలా ముందుకు తీసుకెళ్లేలా ఆ భగవంతుడు డాక్టర్ బంగారి స్వామికి మరో ధైర్యాన్ని కల్పించాలని కోరారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 15 :** కోరుట్ల పోలీస్, జగిత్యాల సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా మాదాపూర్ గ్రామ శివారు రామారావు పల్లె గ్రామ శివారులోని పేకాట స్థావరాలపై దాడి నిర్వహించారు. మాదాపూర్ శివారులో జరిగిన దాడిలో ఒక గ్రూపు వద్ద నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.12,150 నగదు, ఒక బైక్, మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు. ఇదే విధంగా రామారావుపల్లె గ్రామ శివారులో మరో గ్రూపు వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.5,100 నగదు, ఒక బైక్, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలపై సంబంధిత వ్యక్తులపై కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# పోలీస్ సేవ ఓ మహోత్తరమైన బాధ్యత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 15:** పోలీస్ సేవ ఓ మహోత్తరమైన బాధ్యత అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఇటీవలే జగిత్యాల జిల్లాకు చెందిన గ్రూప్1 ఫలితాల్లో డిఎస్పీలుగా ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభలు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవ ఓ మహోత్తరమైన బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయనున్నారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా ఉంటూ క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘుచందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ భాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల

# బకాయిలు విడుదల చేయాలని డిమాండ్

**ఖమ్మం టౌన్ అక్టోబర్ 15 (చురకలు న్యూస్)** 30 సంవత్సరములు పైగా ప్రభుత్వ సర్వీసులో సేవలు అందించి రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ న్యాయ బద్ధంగా రావలసిన ప్రయోజనాలను బకాయిలను విడుదల చేయకుండా వారిని తీవ్ర మానసిక ఆందోళనకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు నిరసిస్తూ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభిస్తూ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య మాట్లాడుతూ గత 18 నెలలుగా రిటైర్ అయిన ఉద్యోగుల జిపిఎఫ్, గ్రేట్ ద్యూటీ, కమ్యూటేషన్ సరెండర్ లీవ్ తదితర ఆర్థిక బకాయిలను విడుదల చేయక పోవడంతో జిల్లాలో కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన చెంది మరణించారు. వారి మరణానికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. 2024 మార్చి తదుపరి ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షనరీ ప్రయోజనాలు రాకపోవటంతో ఆవేదన చెంది జీవితాన్ని చాలిస్తున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి బకాయిల చెల్లింపు కోసం ఏడు వందల కోట్లు విడుదల చేస్తామని ప్రకటించి మాట నిలుపు కోలేదని దానితో అనేక చెల్లింపులు నిలిచిపోవడంతో వేలాదిమంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక మానసిక సమస్యలతో సతమత మవుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన




చర్యలు తీసుకోక పోవడంతో ఖమ్మం నగరం నుండి పెన్షనర్లు సబ్ ట్రెజరీ కార్యాలయానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్లో మందులన్నీ లభించడం లేదని అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం లేదని దానితో అనేకమంది ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసి వస్తుందని జిల్లా కలెక్టర్, మంత్రి జోక్యం చేసుకొని వెల్నెస్ సెంటర్ ను ఆధునికరించాలని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించే హక్కును పెన్షనర్లకు కల్పించాలని అదేవిధంగా సీనియర్ సిటిజన్స్ గౌరవంగా జీవించే హక్కును కాలరాయొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు మానవ హక్కుల కమిషన్ 2007 ప్రకారం వృద్ధుల హక్కులను పరిరక్షించాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాపాడాలని తెలిపారు. పంచాయతీ రాజ్ మాజీ సంఘ నాయకులు వెంకటపతి రాజు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం ఉల్లంఘించవద్దని వారికి ధర్మబద్ధంగా రావలసిన ప్రయోజనాలను వెంటనే కల్పించాలని తెలిపారు. సీనియర్ నాయకులు ఎన్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వవలసిన ప్రయోజనాలను కల్పించాలని. గత ప్రభుత్వం పై ఉద్యోగ పెన్షనర్లకు ఉన్న వ్యతిరేకతతోనే నేడున్న ప్రభుత్వాన్ని బలపరిచామని ఈ విషయం గుర్తుంచుకొని ఉద్యోగస్తులను పెన్షనర్లను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్లు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఖమ్మం నగరానికి మార్చాలని, వెల్నెస్ సెంటర్ ను ఆధునీకరించాలని. జిల్లా మెడికల్ బోర్డులో గల సమస్యలు పరిష్కరించాలని. రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని. ఐదు పెండింగ్ డీఏలను విడుదల చేయాలని. పిఆర్సి ప్రయోజనాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సత్తుపల్లి కల్లూరు వైరా పెనుబల్లి ఏనుకూరు తల్లాడ వైరా మధిర కూసుమంచి నేలకొండపల్లి తదితర మండలాల నుండి వందలాది మంది పెన్షనర్లు ఈ ప్రదర్శన ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య కార్యదర్శి ఎం సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు, ఉపాధ్యక్షులు టి జనార్ధన్. ఆర్థిక కార్యదర్శి డీకే శర్మ. ఆర్గనైజింగ్ కార్యదర్శి పి సాంబశివరావు వై. కాజా మొయినుద్దీన్ పి రాజారావు కూతురు కృష్ణమూర్తి చెల్లి బాబురావు . రాయల వెంకటనారాయణ. బసవరావ్. యు వెంకటేశ్వర్లు. ఆదినారాయణ హనుమంతరావు రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.